విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఆర్థికేతర సమస్యలు వారంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో నిర్వహించిన గ్రామ దర్శినిలో అధికారులు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి గుర్తించిన సమస్యలలో ఆర్థికేతర సమస్యలు వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారన్నారు. పరిష్కరించిన అర్జీలకు సంబంధించి నూరుశాతం ఫొటోలు అప్‌లోడ్ చేశారని అన్నారు. స్పందనలో రెండుసార్లు ఫొటో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, సమస్యతో ఉన్న ఫొటో, పరిష్కరించాక ఫొటో అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆకర్షా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ క్యాంపైన్-2022 పోస్టర్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా యువత బుక్‌లెట్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆకర్షా ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు డా.టి.ఎస్.రావు, జి.శంకరరావు, సైకాలజిస్టులు విడియాల చక్రవర్తి, శ్రావణి, దీప్తి, జగదీష్, హనుమంతరావులు పాల్గొన్నారు. స్పందన కార్యక్రమంలో డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ.కిషోర్, డిపివో నాగేశ్వరనాయక్, డ్వామా పిడి జి.వి.సూర్యనారాయణ, డిఆర్‌డిఎ పిడి వరప్రసాద్; డిఎం అండ్ హెచ్‌వో డా.గీతాబాయి, డీఈవో తాహెరా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలి

అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను కోరారు. సోమవారం స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు మరియు భవనాలు, ఆర్‌టిసి, మున్సిపల్, పోలీస్ అధికారులతో రహదారుల భద్రతపై సమీక్ష నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ మానవ తప్పిదాలు లేకుండా చూడగలిగితే చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించగలమన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గుర్తించడంతో పాటు లైసెన్స్ లేని వాహనచోదకులను గుర్తించి కేసులను నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను తరలించే వాహనాలను రద్దీ లేని రాత్రి సమయాల్లో మాత్రమే అనుమతించి ప్రమాదాలను అరికట్టాలన్నారు. సమావేశంలో ఎడిషనల్ ఎస్పీ ఎన్.వి.రామాంజనేయులు, డిటివో సీతాపతి, నగర కమీషనర్ చంద్రయ్య, జిల్లా ప్రజా రవాణా అధికారి నాగేశ్వరరావు, అర్‌అండ్‌బి, జాతీయ రహదారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం రాజనీతి శాస్త్ర విభాగం పర్యవేక్షణలో జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివనాగేశ్వరరావు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం సుందర్ రావు మాట్లాడుతూ పటేల్ ప్రముఖ స్వాతంత్ర యోధుడిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు భారత దేశంలో విలీనం కావడానికి గట్టి కృషి సల్పి విజయ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ లెక్చరర్ కెప్టెన్ ఆర్ వెంకయ్య, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ టి శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్ వి. మణి ప్రసాద్, ఎకనామిక్స్ అధ్యాపకులు జి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

సర్దార్ వల్లభాయ్ పటేల్ 147 వ జన్మదిన వేడుకలు సందర్భంగా పమిడిముక్కల ఉన్నత పాఠశాల విద్యార్థులు తో జాతీయ సమైక్యతా ర్యాలీ ని యంపిపి కాసాని వేద సుప్రజా ప్రారంభించారు. సోమవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ డి.రాజ్య లక్ష్మి మాట్లాడుతూ పటేల్ ధైర్యసాహసాలు వున్నవారని పాఠ్యాంశాల్లో మేము కూడా చదువామని ఆయన ఆశయాలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చే 3కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవనారాయణ ఎస్ఐ కేన్ని సత్యనారాయణ ఎంపీటీసీ జి.వంశీ, యేనుగ మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో...

కంటికి కనిపించే ప్రత్యక్ష దైవాలే వైద్యులని, దేవుడు ఎలా ఉంటాడో మనకు కనపడదు గాని మనిషి ప్రాణం కాపాడేది మాత్రం వైద్యులేనని కృష్ణాజిల్లా డిప్యూటీ సీఈవో గంజి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఘంటసాల మినీ సాయిబాబా కళ్యాణ మండపంలో మాజీ సర్పంచ్ అందే జగదీష్, మాజీ ఎంపీపీ అందే సూర్య భవాని కుమార్తె డాక్టర్ అందే జీవనసుధ డిప్యూటీ సివిల్ సర్జన్‌గా అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అయిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోస్తాంధ్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి విట్టంశెట్టి వెంకయ్య, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే జగదీష్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చెన్ను రంగారావు, కృష్ణాజిల్లా చేనేత మాజీ అధ్యక్షులు కోదాటి నాగయ్య, విశ్రాంత ఎంఈఓ. వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బుజ్జి, బీసీ నాయకులు అర్జున్ రావు, మాజీ శ్రీదేవి సొసైటీ అధ్యక్షులు చిత్రంజన్స్వాయి తదితరులను ఘనంగా సత్కరించారు..

గూడూరులో...

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక గూడూరు మండలం జమ్మిరామరాజుపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమి కొన్నత పాఠాశాల విద్యార్థులు జాతీయసమైక్యత ర్యాలీ ని నిర్వహించటం జరిగింది ఈకార్యక్రమంలో హెచ్ఎం .దావూద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్ అమలేశ్వరరావు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : ఏఐటీయూసీ పోరాటాల ఫలితమే నేడు కార్మిక వ్యవస్థలో అనేక పెను మార్పులు వచ్చాయని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. సోమవారం ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను కరపాటి సత్యనారాయణ చేతుల మీదుగా ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మిక హక్కుల కోసం నాటి నుండి నేటి వరకు ఎడతెరుపు లేని పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడుతుందని ఆయన అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల కోసం పోరాటం చేసిందన్నారు. మున్సిపల్ కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మట్లాడుతూ ఏఐటీయూసీ కార్మిక సమస్యల కోసం నిరంతరం పోరాడిందని, ఇక మీదట ఇంకా పోరాడుతూనే ఉంటుందని ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం చేసుకుంటాం మనందరం సంతోష పడాల్సిన సమయమని ఆయన అన్నారు. ఆర్టీసీ కార్గో యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఏఐటీయూసీ స్థూపం వద్ద హాస్పటల్ సూపరెంటెంట్ జై కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి దుర్గారావు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, కోన అప్పారావు, ఎర్రంశెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు, ఆర్ఎంట కృష్ణ దొర, దుర్గారావు. శ్రీను, నరేష్, తురక లక్ష్మణరావు లక్ష్మి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అడ్డుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టి తాతయ్య

విశాలాంధ్ర-కంకిపాడు : ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవా లని ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి తాటిపర్తి తాతయ్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ 103 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న సీపీఐ పెనమలూరు నియోజక వర్గ కార్యాలయం ఎదుట పతాకావిష్కరణ చేశారు. అనంతరం తాతయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో పుట్టి కార్మికుల హక్కుల పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అన్నారు. 8 గంటల పని దినాలు, కనీస వేతనాలు, పనిభద్రత వంటివి పోరాడి సాధించుకున్నామని తెలిపారు. నేడు బీజేపీ పాలనలో కార్మిక చట్టాలను సవరిస్తూ ఉన్నారని, 12 గంటల పని అమలు చేయాలని చూస్తున్నారని చెప్పారు.సీపీఐ నాయకులు మోతుకూరి అరుణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ ఉక్కు పరిశ్రమ, ఎల్ఐసీ ,రైల్వే, రక్షణ భీమా వంటి వాటిని కార్పొరేట్ పరం చేస్తూ ఉన్నారని అటువంటి చర్యలను కార్మిక వర్గాలు ఐక్యంగా అడ్డుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వెలగపూడి ఆజాద్ , మిక్కిలినేని రాధాకృష్ణరావు మేరుగు విజయ్ కుమార్ మున్నంగి నరసింహారావు, పాశం రవి కుమార్, వై వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతను కాపాడాలి : డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశ ఐక్యత సమగ్రతను పరిరక్షిస్తూ శాంతి-సామరస్యాన్ని కాపాడవలసి బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని రైల్వే డివిజనల్ మేనేజర్ శివేంద్రమోహన్ తెలిపారు.'ఉక్కు మనిషి'-సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని విజయవాడ రైల్వే డివిజన్ రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను సోమవారం డివిజన్ అంతటా ఘనంగా నిర్వహించారు. రైల్వే మినీ స్టేడియం నుంచి డివిజన్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని డిఆర్ఎం జెండా ఊపి,అధికారులతో కలిసి రన్ లో పాల్గొన్నారు.స్టేడియం నుండి క్లాక్ టవర్, మెయిన్ ఎంట్రన్స్, విజయవాడ స్టేషన్, ఎన్-రూట్ కాల్టెక్స్ రోడ్, పాత ప్రభుత్వ ఆసుపత్రి -రైల్వే ఆసుపత్రి వద్ద ముగిసింది. డివిజనల్ ఆఫీస్ కాంపౌండ్‌లో బ్రాంచ్ అధికారులు, సిబ్బందికి రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. రైల్వే స్టేషన్‌లో స్టేషన్ డైరెక్టర్ పి.బి.ఎన్.ప్రసాద్ స్టేషన్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్‌ఎంలు డి. శ్రీనివాసరావు(మౌళిక సదుపాయాలు),ఎమ్.శ్రీకాంత్(ఆపరేషన్స్) సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ వల్లేశ్వర బి.తోకల,సీనియర్ డిఎమ్ఈ ఎమ్.రవికిరణ్, ఇతర అధికారులు ఆర్.సి. సాహూ,ఆర్.విశ్వనాథ్ రెడ్డి, ఈ.శాంతారామ్,పి. చంద్రశేఖర్ బాబు, కె. శ్రీధర్,షేక్ షాబాజ్ హనూర్‌బీ, సాయిలా సుధాకర్,పి. మాణిక్య రావు, పిఆర్‌ఓ నుస్రత్ ఎం మండ్రుప్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలకూ ప్రజలకు అనుసంధానంగా వ్యూహకర్తలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాజకీయ పార్టీలకు ప్రజలకు అనుసంధాన కర్తలుగా వ్యూహకర్తలు పని చేస్తున్నారని రాజకీయ ఎన్నికల వ్యూహకర్త తాతా సుబ్రహ్మణ్యం తెలిపారు.గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక రాధాని మాత్రమే ఉండాలని అలాగే అన్ని ప్రాంతాలు తప్పని సరిగా అభివృద్ధి చెందవల్సిందే అని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో ఒక రాజధానా లేకపోతే మూడు రాజధానుల అనే అంశంపైనే జరగబోతున్నాయన్నారు. ప్రజలు మాత్రం ఒక రాజధానికే మద్దతు పలకబోతున్నారని వివరించారు. పొగడ్తలు, పతనానికి నాంది, మంచి విమర్శలు విజయానికి నాంది, బూతులు తిట్టుకోకుండా రాజకీయాలు చేయవచ్చు అలాగే వ్యక్తిగత విమర్శలు చేయకుండా అధికారంలోకి రావచ్చు అని అన్నారు.ఒక వ్యూహకర్తగా తాను 8నెలల క్రితం రాష్ట్ర పరిస్థితులపై 36 పేజీల నివేదికతో మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు దగ్గరకు వెళ్ళానని, ఆ నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందజేయాలని కోరానన్నారు.ఆ నివేదికను ఇవ్వలేదని చెప్పినన్ను అవమానకరంగా మాట్లాడారన్నారు. రాజులు మారితే రాజధానులు మారవన్నారు.తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, నేను రాజకీయ వ్యూహ కర్తను మాత్రమేనని అన్నారు.2024 లో ఏ పార్టీ వస్తుందో ఇప్పుడే చెప్పలేమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంచి పథకాలు ఇస్తున్నారని అయితే రాష్ట్రంలో ఐదు కోట్ల మంది జనాభా ఉన్నారని అందులో కోటి మంది జనాభాకు మాత్రమే లబ్ధి పొందుతున్నారని అన్నారు.వైసిపి వివాదాలు జోలికి వెళితే ప్రతిపక్ష పార్టీలు లబ్ధి పొందుతాయని అన్నారు.

రైతు పక్షపాత ప్రభుత్వం : మంత్రి జోగి రమేష్

విశాలాంధ్ర-పెడన : రబీ సాగు కోసం నీరు అందించడంపై నియోజకవర్గ పరిధిలోని రైతులందరి అభిప్రాయాలు పరిగణలో తీసుకొని ఒక వారం రోజుల్లోపు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి జోగి రమేష్ తెలియజేశారు. సోమవారం పెడన పట్టణం మార్కెట్ కమిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కృత్తివెన్ను/ బంటుమిల్లి / పెడన మరియు గూడూరు మండలాల రైతులు మరియు వ్యవసాయ అధికారులతో మంత్రి జో రమేష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులందరూ దాళ్వాకు నీరు అందించాలని మంత్రి జోగి రమేష్ గారిని కోరగా, ఒక వారం రోజుల లోపు వ్యవసాయ మరియు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నీటి పారుదల సలహా మండలి సమావేశం ఏర్పాటు చేసి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దాళ్వాకు నీరు అందించడం వల్ల అనేకమంది కూలి పనివారికి ఉపాధి దొరుకుతుందని,అలాగే పశుగ్రాసం లభ్యత కూడా పెరుగుతుందని రైతులు మంత్రి జోగి రమేష్ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఇక దాళ్వాకు విడుదల చేసే నీరు అపరాల సాగుకు కూడా ఎంతో ఉపయోగ పడటమే కాకుండా రానున్న రోజుల్లో మంచి నీటి ఎద్దడి అనేది లేకుండా ఉపయుక్తంగా ఉంటుందని గూడూరు మండల రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.సుదీర్ఘ చర్చ అనంతరం రైతులందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న మంత్రి 90 శాతం మంది రైతులు రబీ సాగుకు మొగ్గు చూపిన కారణంగా త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలో చినముత్తేవి విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం చినముత్తేవి హైస్కూలు విద్యార్థినిలు ఆటల పోటీలలో సాధించిన ప్రతిభను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్. కుమార్, పి.ఈ.టి. సిహెచ్ శ్రీహరావుతోపాటు సర్పంచ్ కొమ్ముసౌదామణి, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ టి బాబురావులు సోమవారం కొనియాడారు. ఆ పాఠశాల విద్యార్థులు కే వెంకటలక్ష్మి, డి. హిందు, కే. సుష్మ, ఎస్. దుర్గ, నాగ జయశ్రీ లు అండర్ 14 ఖోఖోపోటీలకు సెలెక్ట్ అయ్యారని తెలిపారు. అలాగే, అండర్ 17లో 200 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు పరుగుపంనలో ప్రథమ స్థానం, అండర్ 14 లో 200 మీటర్లు,600 మీటర్లు పరుగుపందనలో ప్రథమ స్థానాలను సాధించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ విద్యార్థినిలు పామర్రు నియోజకవర్గ సాయి లో అక్టోబరు 29న జరిగిన పోటీలలో పాల్గొన్నారపని చెప్పారు.

ప్రజల పక్షాన నిలబడే నాయకుడు పవన్

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతోనే పార్టీ పెట్టి నిజాయితీగా నడుస్తున్న వ్యక్తి ఒక పవన్ కళ్యాణ్ అని మచిలీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై మా పార్టీ అధినేత అయిన పవన్ కళ్యాణ్ ప్రజల దృష్టికి తీసుకొస్తున్న సమస్యలపై వైసిపి ప్రభుత్వం లోని నాయకులు కావాలని పోలీస్ కేసులు పెట్టి హింసలకు గురి చేస్తున్నారే తప్ప ప్రజలకు చేసే మేలు గురించి వైసీపీ అధినేత తో పాటు స్థానిక నాయకులు కూడా ఆలోచించడం లేదని ఆయన దుయ్యబట్టారు. ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ పేదలకు అందించాల్సిన ఇళ్లపై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వం అందించిన టిట్కో ఇళ్లల్లో వైసిపి నాయకులకు ఇవ్వాలని చూడడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి గడ్డం రాజు, వంపు గడవల చౌదరి, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ఒక్కటి చేసిన వల్లభాయ్ పటేల్: ఎస్పీ

విశాలాంధ్ర-మచిలీపట్నం: సంస్థానాలుగా విడిపోయి ఉన్న భారతదేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడు వల్లభాయ్ పటేల్ అని జిల్లా ఎస్పీ పి.జాషువా నివాళులర్పించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని సోమవారం స్థానిక పోలీస్ పెరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించారు. వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి లక్ష్మీటాకీస్ మీదుగా మరల జిల్లా పోలీస్ కార్యాలయం వరకు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జాషువా మాట్లాడుతూ పటేల్ జన్మదినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా జరుపుకోవడం గర్వించదగిన అంశమన్నారు. కార్యక్రమంలో ఎడిషనల్ ఎస్పీ ఎన్.వి.రామాంజనేయులు, ఎస్ఈబి ఎఎస్పీ ఆస్మా ఫర్హీన్, ఎఆర్ ఎడిషనల్ ఎస్పీ ఎస్.వి.డి.ప్రసాద్, డీఎస్పీలు భరత్‌మాతాజీ, రమేష్, విజయకుమార్, పట్టణ ఇనస్పెక్టర్లు, రిజర్వు ఇనస్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వ్యవస్థలను ఒకే తాటిపైకి తెచ్చిన వల్లభాయ్‌పటేల్

దేశంలోని సంస్థానాలన్నింటిని విలీనం చేసి అన్ని వ్యవస్థలను ఒక తాటి పైకి తెచ్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌దే అని కృష్ణా యూనివర్శిటీ రెక్టార్ డి.సూర్యచంద్రరావు అన్నారు. భారత మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతిని కృష్ణా యూనివర్శిటీలో సోమవారం నిర్వహించారు. యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 500మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని రెక్టార్ డి.సూర్యచంద్రరావు, ఆచార్య ఎం.రామిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ సమన్వయకర్త మరియు క్యాంపస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.బాబురెడ్డి, ఎన్‌సిసి సమన్వయకర్త డా.డి.రామశేఖరరెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలల్లోని ఐదు ఎన్ఎస్ఎస్ యూనిట్లకు సంబంధించిన ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి.గోపి, కె.కవిత, స్వరూపరాణి శాంతికృప, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి జయంతి వేడుకలు..

విశాలాంధ్ర-కూచిపూడి : భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మొవ్వమండలం పెదపూడి ఎంపీ యూపీ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో విద్యార్థులు నినాదాలతో పాఠశాల నుంచి ప్రధాన రహదారి మీదుగా పంచాయతీ కార్యాలయం దాకా ఈ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. ఉషారాణి, ఉపాధ్యాయులు ఎస్ నాగమల్లేశ్వరరావు, బి.ప్రభంజనీతదేవి, కంచర్ల నిర్మల, తాతా కొండలరావు, పెదపూడి సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సోమయాజుల శ్రీరామాంజనేయులు, డిజిటల్ అసిస్టెంట్ ఎం అర్జునరావు, సి.ఆర్.పి. తాతా సమర్పణ రావు, పాల్గొన్నారు. కూచిపూడి పంచాయతీలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర-పెడన : పెడన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్లో సమావేశం నిర్వహించారు సమావేశానికి చైర్ పర్సన్ బళ్ళ.జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి అధ్యక్షతన జరిగింది.అజెండాలో 23 అంశాలను పొందుపరిచారు. ఈ అంశాలు కౌన్సిల్ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ గరికి ముక్కు చంద్రబాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ లో షాప్ నెంబర్ 5 యజమాని అద్దె చెల్లించకుండా నిర్వహిస్తున్నారని దానిపైన మున్సిపల్ కమిషనర్ ఆర్ ఐ ఏ విధమైన యాక్షన్ ఎందుకు తీసుకోవడం లేదనిప్రశ్నించారు. వారు సమాధానమిస్తూ ఆ షాపు యజమాని కోర్టు ఇస్తే తీసుకువచ్చారని కోర్టు నిర్ణయం ప్రకారం జప్తు చేయడానికి రూల్స్ లేవని సమాధానం ఇచ్చారు. వార్డుల్లో సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ పారిశుద్ధ్యం పనులు చేపిచ్చుటం లేదని వారిపైన అనేకసార్లు కమిషనర్ కి చెప్పిన చర్యలు తీసుకోవడం లేదని చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ ఖాజా,వైస్ చైర్ పర్సన్ బైలపాటి జ్యోతి మున్సిపల్ కమిషనర్ మల్లవరపు అంజయ్య, మున్సిపల్ ఏఈ కాగిత.రామాంజనేయులు, ఎన్విరాన్మెంట్ ఏఈ బి రమ్య, టౌన్ ప్లానింగ్ అధికారి ఏసుబాబు కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పరవశింపజేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ,శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కౌతాపూర్ణానందం సత్రం హాలులో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతల హృదయాలను పరవశింపచేస్తూ సాగింది. ప్రముఖ గాయని భారతి,రేష్మ, విజయశ్రీ, లక్ష్మీతులసి, షేక్ షబీనా, నాగమణి, డేవిడ్ రాజు, శివశర్మ,మోహన్ రాజ్,రాజేష్,శ్రీనివాస్,నాగేశ్వరశర్మ,శివ శంకరరావు,వేణుగోపాల్,రత్నం తదితరులు నాటి నేటి మేటి చిత్రాలలోని శివ శివ శంకర భక్తవ శంకర,ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీపం,మధు ఒలకపోసే నీ చిలిపి కళ్ళు,నన్ను వదిలి నీవు పోలేవులే,ఏమో ఏమో ఇది,వూ అంటావా మావా ఉ ఊ అంటావా వంటి ఇత్యాది పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు. పర్యవేక్షణ చింతకాయల చిట్టిబాబు చేశారు. అతిథులుగా చీదెళ్ళ నాగేశ్వరరావు,బివి వీరభద్రరావు, కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి, డాక్టర్ చెట్లపల్లి మారుతి ప్రసన్న, శింగంశెట్టి చంద్రశేఖర్,జ్ఞాన కిషోర్, ప్రసూన రామన్ తదితరులు గాయనీ గాయకులను అభినందిస్తూ ప్రసంగించారు. అదే వేదికపై వేలూరి భరత్ సురేంద్ర(అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్),షేక్ ఆసిఫ్(అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్), గడ్డం రవి కిషోర్(విజయవాడ 8వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్),లా ఆఫీసర్ రవికాంత్ లను అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చీదెళ్ళ నాగేశ్వరరావు వారిని పుష్పమాలాంకృతులను చేసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు.

సీపీఐ జాతీయ మహాసభల్లో ప్రజానాట్య మండలికి విశేష గుర్తింపు

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా ప్రజానాట్య మండలి విజయవాడ నగర శాఖ నిర్వహించిన కార్యక్రమాలు, పని విధానానికి మంచి గుర్తింపు వచ్చిందని సీపీఐ నగర శాఖ సహాయ కార్యదర్శి ప్రజానాట్య మండలి నగర ఇన్‌చార్జ్ లంక దుర్గారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి విజయవాడ నగర శాఖ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్ అధ్యక్షతన దాసరిభవన్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లంక దుర్గారావు మాట్లాడుతూ నగరంలో జరిగిన నాటికల ప్రదర్శనలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. అదే విధంగా ప్రతినిధుల సమావేశంలో ప్రదర్శించిన 'మైమ్' నాటకానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా అభినందనలు వచ్చాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను విజయవడ ప్రజానాట్య మండలి వారే ప్రదర్శించారనే పేరు ప్రఖ్యాతలు రావటం శుభపరిణామం అన్నారు. ఈ గుర్తింపు కొనసాగించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విజయవాడలో జరిగిన 24వ జాతీయ మహాసభలను పురస్కరించుకొని నగర ప్రజానాట్యమండలి మహాసభకు ముందు గత 20 రోజులుగా నగరంలో ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది అలాగే నగరంలో అనేక డివిజన్‌లలోప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కొన్ని స్కిట్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో నగర కళాకారులు ప్రజానాట్యమండలి నాయకులు ఇతర డివిజన్ పార్టీ నాయకులు అలాగే రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పెంచలయ్య కూడా సహకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నగర గౌరవ అధ్యక్షులు కె.వి భాస్కర్ రావు, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి డి సూరిబాబు, చిన్నప్పు, రైల్వే రంగారావు, ఎస్ కే భాష తదితరులు పాల్గొన్నారు.

శ్రామికవర్గ హక్కుల సాధనే ఊపిరిగా 'ఏఐటీయూసీ'

ఏఐటీయూసీ ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-మైలవరం: మనదేశంలో బ్రిటీష్ పరిపాలన జరుగుతున్నప్పటికీ శ్రమ దోపిడీకి గురవుతున్న శ్రామికవర్గ విముక్తి కోసం, శ్రామికుల హక్కుల సాధన కోసం భారతదేశంలో ప్రప్రథమంగా ఆవిర్భవించి ఉద్యమాల ఊపిరిగా 103 సంవత్సరములుగా వీరోచితంగా పోరాడుతున్న ఏకైక ట్రేడ్ యూనియన్ సంస్థ ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పారిశ్రామిక పట్టణం ఇబ్రహీంపట్నంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా సిహెచ్ కోటేశ్వరరావు పాల్గొని ఏఐటీయూసీ పోరాటాల చరిత్రను, సాధించిన ఉద్యమాలను వివరిస్తూ ప్రస్తుతం మనదేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ మొత్తం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టి దేశప్రజలను బానిసలుగా మార్చే దుర్మార్గపు చర్యలకు పూనుకుంటున్నదని, లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టి మొత్తం కార్మికవర్గాన్ని భిక్షగాళ్లగా మార్చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. పటిష్టమైన కార్మికోద్యమాల ద్వారా బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపి మనదేశ ప్రతిష్ఠతను కాపాడుకోవాల్సిన అనివార్యత ఏర్పడిందని ఆయన అన్నారు. ముందుగా ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుద్ది రమేష్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జి రాము ఆవిష్కరించారు.

103 కాండీల్స్ వెలుగుల మధ్యలో భారీ కేక్‌ను కట్ చేసిన కోటేశ్వరరావు

ఏఐటీయూసీ 103 వార్షికోత్సవం అని రాసిన పెద్ద కేక్‌ను ఏఐటీయూసీ లాంగ్ లీవ్-లాంగ్ లీవ్ అనే పెద్దనినాదాల మధ్యలో సీహెచ్ కోటేశ్వరరావు కత్తిరించి మొదటగా చిన్నారులకు కేక్ తినిపించి తర్వాత ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హాజరైన మహిళా పురుష కార్మికులతో ఆనందోసాహాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి వర్కింగ్ మహిళా సంఘ నాయకురాలు సీహెచ్ దుర్గాకోటేశ్వరరావు, వివిధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ నాయకులు కృష్ణ, ఎస్‌కే సుభాని, టీ నరసింహారావు, ప్రసాద్, టీ సుబ్బారావు, మధుసూదనరావు, జోజి, మునిమ్మ, కరుణ, వసంత, పార్వతి, గేడిమ్మ తదితరులు నాయకత్వం వహించారు. ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్, విటిపియస్, హెచ్ పిసియల్ ఆటో, ముఠా, టైలరింగ్, తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

స్వాతంత్రోద్యమంలో ఏఐటీయూసీది కీలకపాత్ర

విశాలాంధ్ర-విజయవాడ : భారతదేశ స్వాతంత్రోద్యమంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని ఏఐటీయూసీ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.వి.రామరాజు అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.వి.వీరాస్వామి ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం యు.వి.రామరాజు మాట్లాడుతూ కార్మిక వర్గానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టేలా వాడవాడలా వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించాలని సూచించారు. కార్మిక శక్తి నిర్వీర్యం చేయటానికి కార్మికచట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్‌లను కేంద్రం తీసుకువచ్చిందన్నారు. వీటిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న హక్కులను కార్మికులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. దీనిని ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.జగన్‌మోహన్‌రావు, ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వరరావు కోశాధికారి జి.రాజమౌళి, సహాయ కార్యదర్శులు పి.ప్రకాష్, పి.సౌభాగ్యం, ఎగ్జిక్యూటివ్ సభ్యులు వి.చంద్రం, కె.లక్ష్మి ఎంసీహెచ్ భాస్కర్, వై.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడిన 'ఏఐటీయూసీ'

విశాలాంధ్ర-తిరువూరు: కార్మికోద్యమ పోరాటాల చరిత్రలో కార్మికుల హక్కుల కోసం పోరాడి, కార్మికచట్టాలను సాధించిన ఘనత ఏఐటీయూసీదేనని ఆ సంఘ నియోజ కవర్గ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ట్రేడ్ యూనియన్ మాజీ కార్యదర్శి పసుపులేటి వెంకయ్య పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమ పోరాటంలో సైతం ఏఐటీయూసీ వీరోచిత పాత్ర పోషించిందన్నారు. కార్మికచట్టాలను సాధించి కార్మికులను బానిసత్వం నుంచి విముక్తం చేసిన ఘనత ఏఐటీయూసీదని ఆయన పేర్కొన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు మాట్లాడుతూ కార్మికులు యూనియన్లు పెట్టుకునే హక్కు, నిర్ణీత పనిగంటలు, కనీసవేతనాలు, పీ ఎఫ్, బోనస్ వంటి ఎన్నో హక్కులు ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా దక్కించుకున్నవేనన్నారు. ఆశ, మిడ్ డే మీల్స్, స్కూల్ స్వీపర్స్, అంగన్వాడీ స్కీం వర్కర్స్, మెడికల్ ఎంప్లాయిస్, అసంఘటిత కార్మికులు సమస్యల కోసం ఏఐటీయూసీ నిత్యం పోరాడుతుందని సుందరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్ కే నాగుల్ మీరా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీ, కాంతారావు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అశోక్, ప్రసాద్, గురు బ్రహ్మం, సుభాని, ఉదయ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో..

విశాలాంధ్ర-విస్సన్నపేట రూరల్ : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం విస్సన్నపేటలో ఘనంగా నిర్వహించారు. విస్సన్నపేట మండలం ఏఐటీయూసీ కమిటీ ఆధ్వార్యాన సానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో కార్మికుల సభ నిర్వహించారు. ఈ సభలో ఏఐటీయూసీ జిలా నాయకులు మర్సకట్ల త్యాగరాజు మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటిగా కార్మికులు సంక్షేమానికి కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ 103 సంత్సరాల క్రితం ఏర్పడిందని అప్పటి నుంచి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ అనేక విజయాలు సాధించిందని త్యాగరాజు అన్నారు. నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడి ప్రభుత్వం చట్టాలను రద్దు చేస్తూ నాలుగు వెంచర్ల కోడు తీసుకు వచ్చిందని వాటికి వ్యతిరేకంగా కార్మికులంతా పోరాడాలని పిలుపునిచ్చారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్ ఏఐటీయూసీ పతాకాన్ని ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పసుమర్ది శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరుసకట్ల తాగరాజుతోపాటు ఏఐటీయూసీ నాయుకులు-దానయ్య నాగరాజు ఏసుమస శ్రీనివాసరావు, దంతాల వెంక టేశ్వరరావు, పులిబండ్ల నాగరాజు, చింతకాయల శంకర్ తదితర కార్యకర్తలు పాల్గొని నాయకత్వం వహించారు.

కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాలకు ఏఐటీయూసీ అండ

విశాలాంధ్ర-గంపలగూడెం : కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘాల సాధనకై పోరుబాటలో వెన్నంటు ఉంటూ పోరు సాగిస్తున్న ఏఐటీ యూసీ ఏర్పడి 103 సంవత్సరాల యింది నేటికీ. ఈ సందర్భంగా సోమవారం సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్‌మీరా, గంపలగూడెం మండల కార్యదర్శి యు సాంబశివరావు ఆధ్వర్యంలో గంపలగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల, తోట మూల టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘాలతో కలిసి ఏఐటీయూసీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో సీపీఐ, అనుబంధ సంఘాల నేతలు గవర్రాజు రామకృష్ణ, సిహెచ్ సుబ్బారావు, ఎస్ రామాచారి, తడకమళ్ళ రమేష్, పి సోమయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఊటుకూరులో సీపీఐ నేత ఉమర్‌వల్లి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు.

జగ్గయ్యపేటలో..

సీపీఐ అనుబంధ కార్మిక విభాగమైన ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. యూనియన్ ఆవిర్భావం నుంచి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించిన విజయాలు గురించి వివరించారు. అంతే కాకుండా దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వర్గాలపై అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టారు. ప్రజా సంఘాలు అన్నీ ఏకత్రాటి పైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక నగర్ లో ఉన్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షుడు నీలకంఠం శివ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మళ్ళ రామారావు, చిట్యాల మల్లయ్య, వీర్ల శ్రీను, కర్ల జోజి, వేముల శ్రీను, యాదగిరి, మీరా,సీతారాములు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అగ్రి గోల్డ్ కష్టమర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు చిలుకూరి వెంకటేశ్వరరావు, నృసింహాద్రి వనమాలి, ఎస్ కే శుభాని, అశోక్, వెంకటేశ్వరరావు, రవి, ప్రభాకర్, సాంబారు వెంకటేశ్వర్లు, జెట్టి శ్రీనివాసరావు, దేవిరెడ్డి వెంకటేశ్వరరావు, కాంతారావు, జీ వీర భద్రరావు, వెంకటరత్నం సంఘ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల జ్ఞాపకార్థం అన్నా క్యాంటీన్‌లో అన్న వితరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 102 వ రోజు తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా కీతావారి గూడెం (హుజూర్ నగర్) సీపీఐ నాయకులు దివంగత కామ్రేడ్. బాదె అంతయ్య రామ నర్సమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు బాదె వెంకటేశ్వరరావు, నర్సయ్య, నాగయ్యల వితరణతో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు.పట్టణంలో ఎంతోమంది నిరు పేదలు, కార్మికులు, వివిధ గ్రామాల నుండి పట్టణానికి వివిధ పనుల పై వచ్చిన వారు, విద్యార్థులు, అభాగ్యులు, దివ్యాంగులు 673 మందికి కడుపునిండా భోజనం చేసారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, బాదె వెంకటేశ్వరరావు, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధ క్రిష్ణ, ధమాల సర్వయ్య, షేక్ సర్దార్, అట్లూరి వెంకటేశ్వరరావు, కుంచపర్తి నాగేశ్వరరావు, కేలీ నాగేశ్వరరావు, షేక్ షరీఫ్,గేల్లా వైకుంఠేశ్వరరావు, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరవు, తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని వెల్లంకి, జయంతి, పెద్దాపురం గ్రామాలలో మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి మరియు మౌలిక వసతుల కల్పనకు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. వెల్లంకి గ్రామంలో రూ.84 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ,జయంతి గ్రామంలో రూ.1.22 కోట్ల అంచనా విలువతో నాడు -నేడు లో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి పనులు -మౌలిక వసతుల కల్పన కు ,పెద్దాపురం గ్రామంలో రూ.30 లక్షల విలువతో ఏ.హెచ్.యు.పి పాఠశాల అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేటట్లుగా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి,ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల రమేష్ బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు పూలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF V ADDL., JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.NO. 863 /2019

BETWEEN:
SYNDICATE BANK, NIDAMANURU BRANCH VIJAYAWADA, REPTD. BY ITS MANAGER - **PLAINTIFF**

AND

MADU VENKATA AMAR KUMAR AND ANOTHER - DEFENDANTS

1st defendant:- Madu Venkata Amar Kumar S/o.Madu Srinivasa, carrying on business under the name and style of Pandu Mineral Water Suppliers, residing at Door No.4-80-2, Koneru Complex Besides, Enikepadu, Vijayawada Rural Mandalam.

2nd Defendant:- Madu Venkata Subba Rao S/o.Srirama Murthy, residing at Door No.4-80-A, Janda Chettu Center, Enikepadu, Vijayawada..

Please take Summons that the above Suit is filed against you and the same is posted **on 27-12-2022** for your appearance.

Therefore you are hereby directed to appear **on 27-12-2022 at 10.30 A.M,** either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

MD.HAYAD B.Com., B.L.,
ADVOCATE
#41-9-18, L.R.K. Towers,
SF-2, 2nd Floor,
Ramalayam Street, Naidupeta,
Krishna lanka, Vijayawada-13,

పాత్రికేయులకు నివాస స్థలాలు

విశాలాంధ్ర-వీరులపాడు: అర్హత కలిగిన ప్రతి పాత్రికేయులకి నివాస స్థలాలు కేటాయించడంతో పాటు ఆ నివాస స్థలంలో గృహ నిర్మాణం చేపట్టే వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని తన సొంత నిధుల నుండి కల్పిస్తానని శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ విలేకరులకు హామీ ఇచ్చారు. వీరులపాడు మండల పాత్రికేయులతో కలిసి వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని వీరులపాడు మండల ప్రెస్ క్లబ్ కార్యాలయమును మొండితోక అరుణ్ కుమార్ సోమవారం సాయంత్రం సందర్శించి ప్రెస్ క్లబ్ కార్యాలయానికి కావలసిన మౌలిక వసతులను పాత్రికేయులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్యాలయ మౌలిక వసతులకు అయ్యే ఖర్చులను తన సొంత నిధులను ఖర్చుచేసి వసతులు కల్పిస్తానని పాత్రికేయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జుజ్జూరు పి ఎ సి ఎస్ అధ్యక్షుడు పూల రాంబాబు, పాత్రికేయులు లాల్ మహమ్మద్ గౌస్, ఐలపోగు రవికుమార్, గోపిశెట్టి వరప్రసాద్, అమరా ఉదయభాస్కర్, తాళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'మిషన్ క్లీన్ కృష్ణా-గోదావరి'

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర పభుత్వ ఆదేశాల మేరకు విజయవాడ నగర పాలక సంస్థ అక్టోబర్ 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన మిషన్ క్లీన్ కృష్ణా-గోదావరి కార్యక్రమం ముగిసినట్లు వీఎంసీ అదనపు కమిషనర్ కేవీ సత్యవతి తెలిపారు. అవగాహన కార్యక్రమాల ముగింపు సందర్భంగా స్థానిక 35వ డివిజన్‌లోని ఏలూరు లాకులు, 27వ డివిజన్‌లో రైవస్ కాలువ అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద ఉన్న దుర్గాపురం వాకర్స్ క్లబ్ సహకారంతో మంగళవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో 27, 35వ డివిజన్ల కార్పొరేటర్‌లు కొండాయిగుంట మల్లీశ్వరి, బాలసాని మణిమ్మ, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కోటమ్మ మృతికి సర్పంచ్ దంపతులు సంతాపం

విశాలాంధ్ర-ఎ.కొండూరు : మండలంలోని రేపూడి గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు రేగళ్ల వెంకటరెడ్డి మాతృమూర్తి కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం సర్పంచ్ వజ్రాల సత్యవేణి బ్రహ్మానందరెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కోటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, సభ్యులు ఉయ్యూరు అంజిరెడ్డి, బొట్టు రామచంద్రరావు, జిల్లా యూనియన్ ట్రస్టుభ్యురాలు ముక్కాల విజయలక్ష్మి, పల్నాటి సత్యనారాయణ, గొల్లమందల సంఘం అధ్యక్షులు పాసంగుల పాటి సూరయ్య, రైతులు పాల్గొనిసంతాపం ప్రకటించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-వీరులపాడు: గోకరాజు పల్లి గ్రామ శివారులో ఒక వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నట్లు గ్రామస్తులు సోమవారం ఉదయం పోలీసులకు సమాచారం తెలపగా, పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన వ్యక్తి గోకరాజుపల్లి కి చెందిన వ్యక్తిగా గుర్తించారు. వీరులపాడు ఎస్సై సోమేశ్వరరావు కథనం ప్రకారం గోకరాజుపల్లి గ్రామానికి చెందిన పాపినేని సంగమేశ్వరరావు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య నాగసుధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నెరవేరిన నక్కల కులస్తుల కల

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేద, బలహీన, అట్టడుగు వర్గాలకు సమాజంలో సముచిత స్థానం కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జేసీ నుపూర్ అజయ్, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాసరావు సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, వెల్లంపల్లిశ్రీనివాసరావు, నక్కల కులస్తులను గిరిజనులుగా గుర్తిస్తూ మంజూరైన కుల ధృవీకరణ పత్రాలను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎస్.రామలక్ష్మి, ఖతీఫ్ కౌసర్ బానో, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి రుక్మాందయ్య డీఇవో సీవీ రేణుక, డీఎస్‌వో కోమలిపద్మ, ఐసీడీసీ పీవీ ఉమాదేవి, నక్కల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఆటల పోటీలకు సెయింట్ లూసీ విద్యార్థులు

విశాలాంధ్ర-చందర్లపాడు : నందిగామ లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఇండియా వారు నిర్వహించిన నందిగామ నియోజకవర్గస్థాయి ఆటల పోటీల్లో అండర్-14 త్రో బాల్ గేమ్ లో వై. జీవన కీర్తన, యం. అనిల్ కుమార్, షేక్. రియాజ్, అథ్లెటిక్స్ అండర్ 14లో యం. అనిల్ కుమార్ కు ద్వితీయ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో సిహెచ్. నందుకు ప్రథమ స్థానం, యన్. నాగ సాయి కు ప్రథమ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో బాలురలో యం. అనిల్ కుమార్ కు ద్వితీయ స్థానం, అండర్17 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం పొందిన యం. స్టీఫెన్, క్రాంతి లు అత్యంత ప్రతిభ కనబరిచి నవంబర్ 10 తర్వాత జిల్లా స్థాయిలో జరుగు ఆటల పోటీలకు 8 మంది ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్, సిస్టర్ సువర్చల, వైస్ ప్రిన్సిపాల్ రవి ప్రమీల, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వేమూరి అజయ్ కుమార్ లు తెలిపారు. ఇంతటి విజయానికి కారు కు లైన ఫిజికల్ డైరెక్టర్ వేమూరి అజయ్ కుమార్ ను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కమీషన్ చైర్మన్ ప్రసాద్‌ను తొలగిస్తే ఆందోళనలు తప్పవు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌పై కొన్ని శక్తులు కావాలని అరోపణలు చేస్తూ పదవి నుండి తొలగించటానికి కుట్రలు చేస్తున్నారని వారి ఆటలు సాగన్వీమని ఆయనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ వర్గాల ప్రజల మద్దతు ఉందని ఒక వేళ తొలగించాలని ప్రయత్నాలు చేస్తే పెద్దఎత్తున అందోళనలు చేపడతామని పలువురు ఎస్సీ, ఎస్టీ నాయకులు హెచ్చరించారు. సోమవారం గాంధీనగర్‌లోని ఐలాపురం కన్వెన్షన్ హాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా-కమ్యూనల్ అవార్డ్‌పై ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనారిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేంద్ర బాబు అధ్యక్షతన నిర్వహించారు. విక్టర్ ప్రసాద్ ఎవ్వరికీ క్షమాపణ చెప్పరు. అనంతరం పలు తీర్మానాలను అమోదించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెదర సురేష్ కుమార్ జావాసి పణింద్ర కుమార్, బండి కిరణ్ కుమార్, సురేంద్ర బాబు పిల్లి, అశోక్, పాగల్ల ప్రకాష్,పోలిమెట్ల దేవ కాంతారావు, చింతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్‌కు నివాళి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : కె.వి.ఆర్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీర్తిశేషులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జలజ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తదుపరి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సమైక్యత పరుగులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి రమణ, చాట్ల నిరంజన్, రాము, సిఆర్‌పిలు, జొన్నలగడ్డ. గోపాలరావు, బాబు ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమ్మగడ్డ నేత్ర దానం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన వామప క్షవాది ఎస్టీయూ జిల్లా కార్యదర్శి ముళ్లపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిమ్మగడ్డ శ్రీనివాసరావు ఆదివారం మృతి చెందడంతో అయన నేత్రలను కుటుంబ సభ్యులు ఖమ్మంకి చెందిన నేత్ర నిధికి దానం చేశారు.

నిమ్మగడ్డ కుటుంబానికి మొండితోక పరామర్శ

నిమ్మగడ్డ శ్రీనివాసరావు మృతి చెందటంతో నంది గామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

The Institute of Cost Accountants of India
VIJAYAWADA CHAPTER
D.No. 59A-16-3/9B, RTC Colony, 3rd Road, Patamata, Vijayawada-520008.

TENDER NOTICE

Name of Work : Interior & Allied Works related to New Building at Karanamgari Bazar, Patamata, Vijayawada, Andhra Pradesh.

The Institute of Cost Accountants of India, Vijayawada Chapter inviting Tender for Interior & Allied works related to New Building from reputed construction companies who are having professional qualifications, experience and registered in appropriate local body of Vijayawada Municipal Corporation. Tender schedule may be purchased from the Vijayawada Chapter office. For other details about the tender refer our institute website : www.icmai.in in the "Tender" Section.

S.No.	Name of Work	EMD Amount	Tender Schedule Fee
1.	Interior, Furnishing & Allied Works	Rs.5,00,000/-	Rs. 2,000/-

Interested contractors may submit their sealed tenders in two bid system i.e. Technical Bid & Financial Bid as per the terms and conditions of Tender Documents. The filled in tender documents should submitted in hard copy form in a sealed envelope (separate sealed envelope for Technical Bid and Financial Bid put into one envelope) to the office of Vijayawada Chapter of ICAI at D.No.59A-16-3/9B, RTC Colony, 3rd Road, Patamata, Vijayawada-520008 on or before 14/Nov/2022, 4:00pm.

Chairman
Tender Committee
Vijayawada Chapter of ICAI

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అంద్ర యలమందయ్య గారి కుమారుడు ప్రసాద్ గారు, నివాసం కృష్ణలంక, విజయవాడ వారి సంజాయిషీ పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా :

నా క్లయింటు కృష్ణలంక వాస్తవ్యులు పల్లపోతు ఆంజనేయులు గారి భార్య అయిన మంజు గారి పద్ద మున్సిపల్ వార్డు నెం : 4, ఎన్.టి.ఎస్ నెం : 301/బి, అసిస్మెంట్ నెం : 243697, డోర్ నెం : 41-22/1-39 ర్లు దాఖలా చ॥గ॥ 74.0లు స్థిరాస్థి స్థలము నందు గల ఆర్.సి.సి దాబా బిల్డింగ్‌ను ది : 06-03-2017వ తేదిన ఒక విక్రయ ఖరారు అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసి యుంటిరి. సదరు ఒరిజినల్ విక్రయ ఎగ్రిమెంట్‌ను నా క్లయింటు ది:18-10-2022వ తేదిన జిరాక్స్‌ల నిమిత్తము తన టూవీలర్ వాహనంపై కృష్ణలంక నుంచి నున్న గ్రామమునకు వచ్చుచు నున్న గ్రామమున సదరు ఒరిజినల్ ఎగ్రిమెంట్ వున్న సంచిని జారవిడుచు కొనుట జరిగినది. తదుపరి సదరు ది : 06-03-2017 ఒరిజినల్ విక్రయ ఎగ్రిమెంట్ ఎంత వెదికినను దొరికి యుండలేదు. కావున సదరు ఒరిజినల్ విక్రయ ఎగ్రిమెంట్ దొరికిన వారు నా క్లయింట్‌కు అందజేసిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును. మరియు ఎవరైనను సదరు దస్తావేజును ఎందు నిమిత్తము ఉపయోగించిన వారిపై నా క్లయింటు తగు చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

అంద్ర ప్రసాద్, తండ్రి యలమందయ్య,
డోర్ నెం : 41-22/1-39, భ్రమరాంబపురం,
కృష్ణలంక, విజయవాడ - 13

రావూరి శరత్‌చంద్ర న్యాయవాది
సూర్యాపేట, విజయవాడ - 520002
సెల్ : 9440139317

ముగిసిన ఉపాధ్యాయుల టార్ల్ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-ఎ.కొండూరు : కంభంపాడు హెూలీ క్రాస్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయుల టార్ల్ శిక్షణా కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ముగింపు శిక్షణా కార్యక్రమంలో ఎంఈఓ ఎం.రాజశేఖర్,ఎన్టీఆర్ జిల్లా టార్ల్ పరిశీలకురాలు సిహెచ్.కృపావతిపాల్గొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలోఆర్పీలుగా వి.నాగమల్లేశ్వరి,బి. శైలజ, పి. శైలజ వ్యవహరించిఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు సిద్దార్థ మహిళా కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 3 నుంచి 12 వరకు గోవాలో జరుగనున్న జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు శ్రీదుర్గామల్లేశ్వర సిద్దార్థా మహిళా కళాశాల జూనియర్ ఇంటర్ విద్యార్థిని బి.షణ్ముఖనాగసాయి ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.పద్మజా తెలిపారు. విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం ద్వారా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యిందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినంధించారు.

వోగ్‌ని ప్రారంభించిన జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : భారతదేశపు ప్రముఖ పర్యావరణ స్నేహపూర్వక పెయింట్ల కంపెనీ జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్ వోగ్ శ్రేణి ఫినిషింగ్లను ప్రవేశపెట్టినట్లు జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్ జాయింట్ ఎండి, సీఈవో ఎఎస్ సుందరేశన్ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక, కాస్మోపాలిటన్ భారతీయ వినియోగదారుడికి సొగసైన గోడలను సృష్టించడానికి విలాసవంతమైన ఎఫెక్టులను అందించడం ద్వారా కంపెనీ తన థింక్ బ్యూటిఫుల్ వాగ్దానాన్ని వోగ్‌కు విస్తరించిందన్నారు. ఫ్యాషన్, సంస్కృతిలో తాజా పోకడల నుండి ప్రేరణ పొందిన వోగ్ ఇంట్లో సజీవమైన గోడలను అందిస్తుందని వివరించారు.

మోటోవాల్ట్ నూతన 3ఎస్ సౌకర్యం ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : మోటారు సైకిల్ ప్రయాణం లో ఒక నూతన అనుభూతిని కలిగించే లక్ష్యం తో అత్యాధునికమైన మోటో వాల్ట్ షోరూం వరుణ్‌బజాజ్ సారధ్యంలో విజయవాడలోని ప్రసాదంపాడులో ఆవిష్కరించినట్లు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ వికాస్ జబఖ్ తెలిపారు. వేర్వేరు బ్రాండ్లకు చెందిన విస్తృత శ్రేణి సూపర్ బైకులు అన్ని ఒకేచోట అందుబాటులో అందించు సదుపాయంతో మోటో వాల్ట్ ప్రారంభించామని చెప్పారు. మోటోవాల్ట్‌ను విజయవాడలో ఏర్పాటు చేయటం తమకు ఎంతో సంతోషదాయమన్నారు. అనంతరం మహవీర్ ఆటో దయాగ్నస్టిక్ సిఇఓ ఆంధ్రప్రదేశ్ ప్రమోద్ గలడా మాట్లాడుతూ ఈ నూతన సదుపాయం ఆవిష్కరణతో ,విజయవాడలో మంచి మార్కెట్ ఉందని అంతర్జాతీయ మోడల్స్ విజయవాడలో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. మా ఖాతాదారులకు ఎలాటి ఇబ్బందులు లేని అమ్మకాలను, సేవలను అందించటం ద్వారా వారికి అత్యున్నత అనుభూతిని కలిగించాలనేది మా లక్ష్యమన్నారు. పటిష్టమైన విస్తరణ కోసం మోటో వాల్ట్ దేశ వ్యాప్తంగా విజయవాడలోని ఈ అవుట్ లెట్ తో కలుపుకుని 23 టచ్ పాయింట్స్ స్థాపించనున్నదన్నారు.

ఏపీ డెఫ్ అండ్ హార్డ్ ఆఫ్ హియరింగ్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ : ఏపీ డెఫ్ అండ్ హార్డ్ ఆఫ్ హియరింగ్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం సోమవారం విజయవాడలోని ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ వివరాలు అధ్యక్షురాలు పి.వైష్ణవి, ఉపాధ్యక్షులు బి.నారాయణ, ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్, కోశాధికారి సురేష్‌రెడ్డి, కార్యదర్శులు రాజేష్‌బాబు, వై.రాజశేఖర్‌రావు, ఎం.మోహన్ ఉన్నారు. వీరు 2025వ వరకు ఈ పదవిలో కొనసాగుతారని అధ్యక్షురాలు పి.వైష్ణవి తెలిపారు.

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-తిరువూరు: విదేశీ సంస్థానాల విలీనం ద్వారా జాతీయ సమైక్యత, దేశ సమగ్రతను కాపాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సుశీలరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. పటేల్ చిత్ర పటానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత దేశానికి ఉప ప్రధానిగా, కేంద్ర హెూంశాఖ మంత్రి గా ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుని ఉక్కు మనిషి గా దేశానికి సేవలందించారని ప్రిన్సిపాల్ తెలిపారు. రాజనీతి శాస్త్రం విభాగం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విభాగాధిపతి టీవీ దుర్గా ప్రసాద్, తెలుగు లెక్చరర్ విజయానంద రాజు, అధ్యాపకులు సతీష్, చంద్ర బాబు, సునీల్, నాగరాజు, దుర్గనంద్ పాల్గొన్నారు. అనంతరం కళాశాల రిటైర్డ్ లెక్చరర్ దాత ఎంవీ జయ ప్రకాష్ రు.లక్ష వితరణతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ప్రిన్సిపాల్ ప్రారంభించారు. సత్యసాయి సేవా సమితి అధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో "ఉక్కుమనిషి" మాజీ ఉప ప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 138వ జయంతిని ఎంపీడీవో వై పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి డి బాబురావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటీవ్ బ్యాంక్ (ఏపీసఓటీబీ)లిమిటెడ్‌లో అక్టోబరు 31 నుంచి నవంబరు 6వ తేది వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఏపీసీఓటీబీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎస్.రెడ్డి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ' కరప్షన్ ఫ్రీ ఇండియా ఫర్ ఎ డెవలప్‌మెంట్ నేషన్' అనే థీమ్‌తో ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాలనలో క్రమబద్ధమైన పురోగతిని సాధించేందుకు ఉద్యోగులులో అవగామన కల్పించడం పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా విజిలెన్స్ ప్రతిజ్ఞ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వారం రోజుల పాటు అధికారులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ఎస్.రాజయ్య, ఆర్.సురేన్ బాబు, జీఎం ఎస్.వెంకట రత్నం, పీఎస్ మణి, ఆప్కాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నోత్తరాలకు సమాధానంలేని కౌన్సిల్

ప్రజలపై భారాలు వేసేందుకు అధికార పక్షానికి వేధిక
చరిత్రలో లేని విధంగా ప్రజలపై భారాలు వేసిన కౌన్సిల్
టీడీపీ, సీపీఐ(ఎం) సభ్యులు ఆరోపణ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ప్రశ్నోత్తరాలపై సమాదానాలులేని కౌన్సిల్ సమావేశంగా మారిందని, ప్రజలపై భారాలు వేసేందుకు కౌన్సిల్ అధికార పక్షానికి వేధికగా మారిందని, ప్రజలపై భారాలు వేసిన కౌన్సిల్‌గా చరిత్రలో నిలిచిపోతుందని కౌన్సిల్‌లో విపక్షాలైన టీడీపీ, సీపీఎం సభ్యులు ఆరోపించారు. విపక్ష సుభ్యుల ప్రతిపాదనలపై వారు మాట్లాడే అవకాశం లేకుండా ఈ సమావేశం మారటం నగర ప్రజల దౌర్భాగ్యమని విపక్షాలు మండిపడ్డాయి. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నగర పాలక సంస్థ సర్వసభ్య సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఏజెండాలో 137 అంశాలను కౌన్సిల్ ఆమోదం కోసం కౌన్సిల్ ముందుంచారు. వీటిలో 40కిపైగా అంశాలను ఆమోదించగా

మరో మూడు అంశాలను తిరష్కరించారు. 65 అంశాలకుపైగా రికార్డు చేయటానికే పరిమితంగా కాగా 9 అంశాలను ఆఫీసు రిమార్కులు కోరారు. మరికొన్ని అంశాలను ఆఫీసు సూచనల నిమిత్తం, కొన్ని అంశాలు ఆఫీస్ ర్యాట్‌పై చేస్తూ తీర్మానించారు. తొలత ప్రశ్నోత్తరాల అవర్‌ను కౌన్సిల్‌లో చర్చకుపెట్టిన అధికార పక్షం ప్రశ్నోత్తరాల్లోని పలు ప్రధానమైన అంశాలపై విపక్షాలు నిలదీశాయి. వాటిపై అధికార పక్షం సమాదానాలు ఇవ్వకపోగా విపక్ష సభ్యులపై అధికార పక్ష సభ్యులు ఎదురుదాడికి దిగుతీ సభా కాలాన్ని అధికార పక్షం వావాలనే వృదా చేసి సమాదానాలు దాటవేసినట్లు విపక్ష సభ్యులైన టీడీపీ, సీపీఎం సభ్యులు ఆరోపించారు. అధికార, విపక్షాల సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలతో సభలో గందర గోళం ఏర్పడింది. ప్రశ్నోత్తరాలపై సమాదానం చెప్పాలను విపక్షాలు పట్టుపట్టాయి. అయినా ప్రయోజనంలేకపోయింది. దీంతో మేయర్ కలుగజేసుకుని ఇరుపక్షాల సభ్యులకు సర్ది చెప్పటంతో సభ సర్దుమణిగింది. అనంతరం కౌన్సిల్ ఎజెండాలోని అంశాలను అధికార పక్ష సభ్యులు చర్చకుపెడుతున్నట్లు ప్రకటించి అనంతరం చర్చకుపెట్టారు. దీంతో టీడీపీ, సీపీఎం సభ్యులు పలు ప్రజలపై వేస్తున్న చెత్త పన్నులు, ప్రజలకు అందించే వినోదంపై పార్కుల ఫీజులు వేయటంతో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో అస్థవ్యస్తంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్యలు, అద్వానంగా ఉన్న రోడ్లు, నిలిచిపోయిన అభివృద్ధి పనులు ఇష్టాను సారంగా ప్రజలపై పన్నులు వేసేందుకు కౌన్సిల్ ముందుంచిన అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రజలపై వేస్తున్న పన్నులు వెనక్కి తీసుకోవాలని విపక్షాలు పట్టుపట్టాయి. కాని ఇవేమీ పట్టని అధికార పక్షం సంఖ్యా బలంతో పలు ప్రజా వ్యతిరేక అంశాలను ఆమోదించుకోవటంపై విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి.

ఈ సందర్భంగా టీడీపీ ఫ్లోర్‌లీడర్ ప్రసాద్, సీనియర్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, తదితర సభ్యులు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కౌన్సిల్‌లో ప్రజా స్వామ్య విరుద్ధంగా వ్యహరిస్తూ విపక్షాల గొంతునొకుతూ ప్రజావ్యతిరేక విదానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. కౌన్సిల్ ఏర్పడి ఏడాదిన్నర కాలం అయినప్పటికీ నగరంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని డివిజన్‌కు అభివృద్ధి పనులు నిమిత్తం రూ.30లక్షలు బడ్జెట్ ఇవ్వలేని దుస్తితిలో ఉందని ఆరోపించారు. కౌన్సిల్ సమావేశాల్లో విపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా నిరంకుశత్వంగా వ్యవహరించటం వైసీపీకే దక్కిందన్నారు. రాష్ట్రం నుంచి రావాల్సిన రూ.250 కోట్లులో ఒక్క లక్ష రూపాయిలు నగరాభివృద్ధికి తీసుకురాలేని ఎమ్మెల్యేలు కౌన్సిల్ నిర్వాహణను కనుసన్నల్లో నడపటం దారుణమన్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో పనులు నిమిత్తం వర్కు ఆర్డర్లు ఇచ్చి 10 నెలలు అయినా ఇంత వరకు పనులు మొదలపెట్టలేని దుస్తితితో తలదించుకోవాల్సిన అధికార పార్టీ సభ్యులు కౌన్సిల్‌లో విపక్షాలపై ఎదురుదాడికి దిగి సమస్యలను పక్కదారి పట్టిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారంటూ అగ్రహం వ్యక్తం చేశారు.

సీపీఎం సభ్యులు బోయి సత్యబాబు మాట్లాడుతూ చరిత్రలో లేని విదంగా కౌన్సిల్ ఏర్పడిన నాటి నుంచి చెత్త పన్నుతో మొదలు పెట్టి ఆస్తి ఆధారిత పన్ను పెంపు చేపట్టంతో పాటు యూజర్ చార్జీల పేరుతో డ్రెయినేజి, మంచినీటి ఛార్జీలు పెంచి ప్రజలను పీక్కుతుంటూ అతీ చాలక పార్కుల పేరుతో ప్రజలపై భారాలు వేసే కార్యక్రమాన్ని కౌన్సిల్ ద్వారా చేపట్టటం దారుణమని విమర్శించారు. కౌన్సిల్‌లో ప్రశ్నోత్తరాలపై ప్రశ్నలకు సమాదానం ఇవ్వకపోగా వాస్తవాలను భయటకు రానీయకుండా విపక్షాలను అధికార పక్షం సభ్యులు అడ్డుకోవటం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ప్రతిపాదనలపై మాట్లాడే అవశాలంలేని విదంగా కౌన్సిల్ దిగజారటం మునుపెన్నడూ చూడలేదన్నారు. కేవలం ప్రజలపై భారాలు వేసేందుకు మాత్రమే కౌన్సిల్ వేదిక అయ్యింది తప్ప నగర అభివృద్ధికి, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ఏమాత్రం అధికార పక్షం చిత్తశుద్ధి చూపటంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్‌గాంధీ పార్కులో చిన్నల వద్ద నుంచి పెద్దల వరకు చార్జీలు పెంచి ఫోటోలు తీసినా డబ్బులు వసూలు చేసి ప్రజలకు వినోదాన్ని దూరం చేస్తున్నదానిపై ఉన్న శ్రద్ధ రాష్ట్రం నుంచి రావాల్సిన రూ.650 కోట్లు నిదులు రాబట్టి నగరాభివృద్ధి చేయటంలో పాలక పక్షం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. పాలక పంక్షం రాష్ట్రానికి వాస్తవ విషయాలు చెప్పి నిదులు రాట్టకుండా ప్రజలు మేలు కోరే కార్యక్రమాలు చేపట్టటంలేదన్నారు. విజయవాడ నగరంలో జగన్న ఇళ్లు ఎన్ని పూర్తి చేశారు, టిట్కో ఇళ్లు ఎన్ని పూర్తి చేశారో సమాదానంలేదన్నారు. సంక్షేమ పథకాలు అన్యాయంగా రద్దు చేయటంపై కౌన్సిల్ సమాదానం చెప్పటంలేదని, చరిపోయిన, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్సు ఇవ్వకపోగా గతేడాది 120 అదనపు సిబ్బందిని తీసుకోవాలని చేసిన తీర్మానంపై అమలు కావక పారిశుధ్యం అద్వానంతో నగరంలో ప్రజలు డెంగీ, మలేరియా జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని కౌన్సిల్‌లో చర్చించాలని సూచిస్తే అందుకు అధికార పక్షం సిద్దంగా లేకపోవటం దారుణమన్నారు. రానున్న రోజుల్లో నగరంలో నడిస్తేనే ప్రజలపై పన్నులు వేసేందుకు కౌన్సిలలో తీర్మానాలు చేశారని ఇంతకన్నా విజయవాడ కార్పొరేషన్‌లో తప్ప ప్రపంచంలో ఎక్కడా జరగదన్నారు. ఆయా అంశాలను వెనక్కు తీసుకోవాలని కౌన్సిల్‌లో కోరుతుంటే చెవిటివాని ముందు శంఖం ఊదినట్లుగ ఆందని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండర్కర్ పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర-విజయవాడ : నవజీవన్ బాల భవన్ విజయవాడ ఆధ్వర్యంలో పెజ్జోనిపేటలోని మానసిక వికాస కేంద్రములో కుటుంభవ్యవస్థ బలోపేతంలో భాగంగా నవజీవన్ పూర్వ విద్యార్థుల కుటుంబాలకు సోమవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ వ్యక్తి పెరుగుదలకు కుటుంబమే ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. డాన్ బోస్కో నవజీవన్ బాల భవన్ బాలల అభివృద్ధి, కుటుంభ సంక్షేమం కొరకు కృషి చేస్తుందని చెప్పారు. , కుటుంభ విలువలతో బాలలు పెరగాలని, వారి ప్రేమ ఆప్యాయత, కష్టాలు సుఖాలు, అన్ని తెలుసుకుంటారు అని, కుటుంభ వ్యవస్థలో బాలలు పెరగాలి అని నవజీవన్ బాల భవన్ గట్టిగా నమ్ముతున్నామని పేర్కొన్నారు. కోవిద్ పరిస్థితుల దృష్ట్యా నవజీవన్ బాల భవన్ హెూమ్ నుండి బాలలు ను వారి వారి కుటుంబాలకు పంపించటం జరిగిందన్నారు. అప్పటి నుండి ఆ కుటుంబాలకు సహాయ సహకారాలుగా విద్యా , వైద్య పరంగా, ప్రతి నెలా నిత్యావసర సరుకులు పంపిణీ, కుటుంబాల జీవనోపాధికి అవసరమైన సహాయం, వారి నివసిస్తున్న గృహాలకు మరమ్మతులు లాంటి కార్యక్రమాలతో వారి కుటుంబాన్ని బలోపేతం చేస్తూ కుటుంభ వ్యవస్థకి ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ నవజీవన్ పూర్వ విద్యార్థుల కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ విద్యార్థులు , వారి కుటుంబ సభ్యులు వచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. కుటుంబంలోని వ్యక్తిని తీర్చిదిద్దడంలో కుటుంబ పాత్ర ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని, కుటుంబంలోని తల్లిదండ్రులు, ఇతర పెద్దలు పిల్లల్ని సక్రమ మార్గంలో నడిపించి చక్కదిద్దడానికి అవకాశం ఉన్న ఒకే వ్యవస్థ మన కుటుంభ వ్యవస్థ అన్నారు. అనంతరం కౌన్సిలర్ సీహెచ్. ప్రసన్న మాట్లాడుతూ పిల్లలను సక్రమ మార్గములో పెట్టవలిసిన బాధ్యత తల్లితండ్రులదే అన్నారు, పిల్లలు తప్పు చేస్తున్నారు అంటే అందులో తల్లి తండ్రులు పాత్ర కూడా ఎక్కువ గా ఉంటుంది అని, ముఖ్యంగా తల్లి తండ్రులకు పిల్లల ప్రవర్తన పై పూర్తిగా అవగాహన ఉండాలని,, వారి ని ప్రతిక్షణం గమనించుకోవాలని నవజీవన్ బాల భవన్ సంస్థ మీకు ఎన్నో అవకాశాలు కలిపిస్తుంది దాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు . అనంతరం పూర్వ విద్యార్థుల కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్, సైకాలజిస్ట్ జి అనుష, జోనల్ కోఆర్డినేటర్ యం డి వసంత కుమారి, జె ఆంజనేయులు, బి రమేష్, జె వాణి, కె ప్రియాంక, డి శ్రీవల్లి, ఎఫ్ మమత, బి రవి, నవజీవన్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

బిల్డర్ రాజు హత్య కేసులో ఐదుగురి అరెస్టు

- ఏడాది తరువాత కొలిక్కి వచ్చిన హత్య మిస్టరీ

విశాలాంధ్ర-విజయవాడ : గత ఏడాది అక్టోబరు 31వ తేదిన నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన బిల్డర్ రాజు హత్యకు సంబంధించిన కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన వీలేకర్ల సమావేశంలో పశ్చిమ జోన్ ఇన్‌చార్జ్ డీసీపీ కొల్లి శ్రీనివాస్, నార్త్ డివిజన్ ఇన్‌చార్జ్ ఏసీపీ జి.వి.రమణ మూర్తి కేసు వివరాలు వెల్లడించారు. ఏడాది తరువాత కేసు మిస్టరీ వీడిందన్నారు. నిందితుల నుంచి వద్ద నుంచి 30 గ్రాముల బంగారం, హత్యకు ఉపయోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నంకు చెందిన బిల్డర్ పీతల అప్పలరాజు విజయవాడ దేవినేని గాంధీపురంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. హతుని వద్ద తాపీ మేస్త్రీగా పని చేస్తున్న కొటారి సాయికుమార్‌తో పరిచయం ఏర్పడింది. రాజుకు భోజనం ఏర్పాట్లు సాయికుమార్ చూసే వాడు. ఈ క్రమంలో సాయికుమార్ భార్య సుధారేవతిని కోరిక తీర్చమని కోరాడు. దీంతో సాయికుమార్ బిల్డర్ రాజును హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. దీనికి సాయికుమార్ కుటుంబ సభ్యులు సహకారం అందించారు. బిల్డర్ రాజుకు భోజనంలో విషం కలిపి అనంతరం తలపై ఇనుపరాడ్‌తో బలంగా కొట్టి హతమార్చారు. కేసును లోతుగా దర్యాప్తు చేసి ఐదుగురు నిందితులు కొటారి సాయి కుమార్, వెంగళ భవానీ శంకర్, కొటారి సుధా రేవతి, వెంగళ శివపార్వతి, తుమ్మల చూడామణిలను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. వీరి నుంచి 30 గ్రాముల బంగారం, హత్య ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

స్పందనపై స్పందించండి

డివిజన్, మండల, సచివాలయ స్థాయిలోనే పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పందన అర్జీలకు స్థానికంగానే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతివారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్‌లు సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీ దారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్, మండల, గ్రామ, వార్డు సచివాలయ స్థాయిల్లోనే స్పందన అర్జీలు పరిష్కారం కావాలన్నారు. తమ వినతులకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అర్జీదారులకు కలిగించాలన్నారు. స్పందనపై అధికారులు స్పందించి స్థానికంగానే సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తమ వినతులకు స్థానిక అధికారుల నుండి సరైన స్పందన రాలేదనే ఫిర్యాదులు రాకూడదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందన కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మకంగా తీసుకొని ప్రతి వారం దీనిపై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. వినతులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని, పరిష్కారం కాని వాటికి తగిన కారణాలను అర్జీదారులకు వివరించాలన్నారు. అర్జీలు స్వీకరించే సమయంలో వారు చెప్పే విషయాలను అధికారులు ఓపిగ్గా విని పరిష్కారం అవుతుందనే నమ్మకం వారిలో కలిగించాలన్నారు. స్పందన ద్వారానే కాకుండా గ్రామ, వార్డు సచివాలయాలు, 1902 కాల్ సెంటర్, మొబైల్ యాప్, వెబ్ అప్లికేషన్ ద్వారా కూడా ప్రజలు అర్జీలను సమర్పిస్తారని వాటినికూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారం చూపాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో 149 అర్జీలు నమోదు కాగా వీటిలో రెవెన్యూ-56, పోలీస్-19, ఎంపీడీయు 15, డీఆర్‌డీఏ-13, అగ్రికల్చర్-11, పంచాయతీ రాజ్-7, హెల్త్-5 డ్వామా-5, జిఎస్‌డబ్ల్యుఎస్-5 మరో 13 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయని తెలిపారు.